క్లుప్తంగా

దండారీ ఉత్సవాలు ప్రారంభం

నేరడిగొండ: ఆదివాసీ గ్రామాల్లో దండారీ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నేమలి ఈకలతో గుస్సాడీలు తయారు చేసిన టోపీలను ధరించి సందడి చేయనున్నారు. ఆదివారం మండలంలో ఆరెపల్లి, లింగట్ల, యాపల్‌గూడ, మాదాపూర్, వాగ్దారి, గుత్పాల, రెంగన్‌వాడీ, లఖంపూర్, నాగమల్యాల్ గ్రామాల్లో ఏత్మాసూర్ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.

నేటి నుంచి దండారీ ఉత్సవాలు జరుపుకోవాలి

సిరికొండ: మండలంలోని ఆదివాసీలు దండారీ ఉత్సవాలను నేటి నుంచి జరుపుకోవాలని కోరుతూ.. మండల కేంద్రంలో ఆదివారం ఆదివాసీ నాయకులు సమావేశమయ్యారు. దండారీ ఉత్సవాలు, ఏర్పాట్లు, తదితర అంశాలపై చర్చించారు. రిమ్మ సార్‌మేడీ అమృత్ రావ్, పాండు, బాదుపటేల్, భీంరావు, తదితరులు పాల్గొన్నారు.

భీం అడుగుజాడల్లో నడవాలి

నేరడిగొండ: కుమురం భీం అడుగుజాడల్లో నడవాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడప నగేశ్ అన్నారు. భీం 83వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో రాయిసెంటర్ సార్‌మేడి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భీం విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బోథ్ డివిజన్ అధ్యక్షుడు తొడసం శంకర్, మండల అధ్యక్షుడు జుగ్నక్ సాంబన్న, ఎంప్లాయీస్ యూనియన్ ఉద్యోగులు సోయం గంగాధర్, జలపత్, కోట్నాక్ కోటేష్, మండాడి కృష్ణ, భీంరావు, నగేశ్, పెంట వెంకట రమణ పాల్గొన్నారు.

ఘనంగా కుమురం భీం వర్ధంతి

బేల: మండల కేంద్రంలోని కుమురం భీం చౌరస్తాలో ఆదివాసీ సంఘాల నాయకులు ఆదివారం కుమురం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజ్‌గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు మెస్రం తిర్పక్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు సిడాం నందకుమార్, ఉపాధ్యక్షుడు నైతం సీతారాం, కొరంగే జంగ్‌షా, పెందుర్ రాందాస్, కాత్లే భగవాన్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నార్నూర్: బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. ఆదివారం గాదిగూడ మండలంలోని బోడ్డిగూడ, గాదిగూడ గ్రామాల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆయన వెంట ఎంపీపీ అడ చంద్రకళ రాజు, వైస్ ఎంపీపీ యోగేశ్, కార్యకర్తలున్నారు.

బీఎంపీని ఆదరించాలి

ఎదులాపురం: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన్ ముక్తి పార్టీని ఆదరించాలని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీఎంపీ అభ్యర్థి సూర్యవంశీ విద్యాసాగర్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఇచ్చిన హామీలను వందశాతం అమలు చేస్తామన్నారు.

ఉట్నూర్‌లో బీఆర్‌ఎస్ రోడ్ షో

ఉట్నూర్‌రూరల్: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీఆర్ చౌక్ నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా అంగన్‌బజార్, పాత బస్టాండ్ వరకు రోడ్‌షో నిర్వహించారు. రోడ్ షోలో అభ్యర్థి జాన్సన్ నాయక్ పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఎంపీపీ జైవంత్‌రావు, పూర్ణచందర్, సెడ్మకి సీతారాం, పుష్పరాణి, ఎస్పీ రెడ్డి, దాసండ్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

ఆదిలాబాద్‌టౌన్: గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటన ఆదివారం జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పౌరసరఫరాల శాఖ ఆదిలాబాద్ ఎంఎల్‌ఎస్ పాయింట్‌లో చాందా(టి) గ్రామానికి చెందిన డ్రైవర్ మానిక్ రావు(55) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి రేషన్ బియ్యాన్ని లారీలో కచ్‌కంటి గ్రామానికి తరలిస్తున్నాడు. గాంధీ పార్కు ప్రాంతంలో ఆకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో లారీని పక్కకు నిలిపివేశాడు. గమనించిన స్థానికులు ఆయనను చికిత్స నిమిత్తం రిమ్స్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

నవజాత శిశువుకు అంత్యక్రియలు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఓ మహిళ ఇటీవల రిమ్స్‌లో శిశువుకు జన్మనిచ్చింది. శిశువు అనారోగ్యంతో శనివారం రాత్రి మరణించింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులు బెస్ట్ వెల్ఫేర్ సొసైటీని సంప్రదించారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో ఈ స్వచ్ఛంద సంస్థ ముందుకొచ్చింది. పట్టణంలోని తిర్పెల్లి శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు అజీజ్, శోయబ్ ఖాన్, ముజీబ్, జునైద్, రహమాన్, అర్బాత్ పాల్గొన్నారు.

ఓటుతోనే దేశప్రగతిలో మార్పు

- మంచి పాలన రావాలంటే ఓటే వజ్రాయుధం
- యువ ఓటర్ల మనోగతంపై 'సాక్షి' కథనం



బోథ్: దేశం అభివృద్ధి చెందాలంటే మంచి పాలన అవసరం. మంచి పాలన కావాలంటే ప్రజలకు సేవ చేస్తూ.. దేశ అభివృద్ధికి నిరంతరం కృషి చేసే నాయకుడు అవసరం. అటువంటి నాయకులను ఎన్నుకోవాలంటే ఓటే ఆయుధం. ఓటు ద్వారానే పాలకులను ఎన్నుకునే అవకాశం ఉంటుంది. అయితే ఇటీవల ఓటు హక్కు పొందిన యువత తమ ఓటుహక్కును బాధ్యతగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. మంచి పాలన, మంచి నాయకులు రావాలంటే ఓటే ఆయుధం. ప్రస్తుతం ఎన్నికల సీజన్ ప్రతీ పార్టీ నాయకుడు గ్రామాల్లోకి వచ్చి ఓటు వేయాలని అభ్యర్థిస్తుంటారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకున్న యువత ఎవరికీ ఓటు వేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఎన్నికల నేపథ్యంలో యువ ఓటర్ల మనోగతాన్ని 'సాక్షి' తెలుసుకునే ప్రయత్నం చేసింది.

సమస్యలు పరిష్కరించే వారికే..



సమస్యలు పరిష్కరించే నాయకులకే ఓటు వేస్తా. రాజ్యాంగం కల్పించిన హక్కును ఉపయోగించుకుంటాను. ఎన్నికలప్పుడు వచ్చి, తరువాత కనిపించని నాయకుడికి ఓటు వేయకూడదు. యువత ఆలోచించి మంచి నాయకుడిని ఎన్నుకోవాలి.

– జాదవ్ ఆశిష్, చింతలబోరి

ప్రలోభాలకు లొంగవద్దు



ఎన్నికలు రాగానే నాయకులందరూ గ్రామాల్లోకి వస్తున్నారు. తాయిలాలకు లొంగకూడదు. ప్రలోభాలకు గురిచేసి ఓటు వేయించుకునేందు పన్నాగాలు పన్నుతున్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి. అభివద్ధి చేసే సత్తా ఉన్నోడికే నా ఓటు.

– కసిరే నిఖిల్, సొనాల

మన భవిష్యత్ మన చేతుల్లోనే



ఓటు అనే ఆయుధాన్ని సరిగా వినియోగించుకోకపోతే భవిషత్‌లో నష్టపోతాం. మన భవిష్యత్ మన చేతుల్లోనే ఉంది. మంచి పాలన, మంచి నాయకులను ఎన్నుకోవాలంటే యువత కచ్చితంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి. అప్పుడే దేశం ప్రగతిబాటలోనడుస్తుంది.

– జి. కృనాల్, విద్యానగర్, ఆదిలాబాద్

ఓటు రాజ్యాంగం ఇచ్చిన హక్కు



భారతదేశం ప్రజాస్వామ్య దేశం. ఓటు ద్వారానే నాయకులను ఎన్నుకోవాలి. అంతటి పవిత్రమైన ఓటును ప్రతిఒక్కరూ వినిమోగించుకోవాలి. ఓటును డబ్బులకు అమ్ముకోవద్దు. మంచి నాయకుడిని ఎన్నుకోవాలి. అభ్యర్థి నచ్చకపోతే నోటాకు అయినా వేయవచ్చు.

– శివ శంకర్ గొల్లపల్లి,సొనాల

నోటుకు ఓటు అమ్ముకోవద్దు



ఓటర్లు నోటుకు ఓటును అమ్ముకోవద్దు. ప్రస్తుతం ఎన్నికలు వచ్చాయి. సరైన నాయకులకే ఓటు వేయాలి. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మంచి పాలన అవసరం. మంచి పాలన ఉండాలంటే మంచి నాయకులుకావాలి. ఓటు వేసే ముందు జాగ్రత్తగా ఆలోచించాలి.

– బందారి రోహిత్,సొనాల

'సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి'



ఎన్నికల ప్రచారంలో అనిల్‌జాదవ్

ఇచ్చోడ: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని బోథ్ బీఆర్‌ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని ముఖరా(బి) గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతిపక్ష పార్టీలను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రీతంరెడ్డి, కన్వీనర్ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ గాడ్గే సుభాష్, సర్పంచ్ అడవ్ మారుతి పాల్గొన్నారు.

అనిల్ జాదవ్‌ను గెలిపించాలి

తలమడుగు: బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం తలమడుగు, రుయ్యాడి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు, ఎమ్మెల్యే రాథోడ్ బాపురావులు తోడు దొంగలని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ ఎంపీ గోడం నగేశ్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మొట్టె కిరణ్ కుమార్, వెంకటేశ్, పిడుగు సంజీవ్‌రెడ్డి, వసంత్ రెడ్డి, కేదరేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

తాంసి: భీంపూర్ మండల కేంద్రంలో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భీంపూర్ జెడ్పీటీసీ సుధాకర్, నాగయ్య, అఫ్రోజ్, లింబాజీ, వెంకటస్వామి, సంతోష్, అనిల్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్, బీజేపీని ప్రజలు నమ్మరు'



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: కాంగ్రెస్, బీజేపీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం పట్టణంలోని మహాలక్ష్మివాడలో పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు రోకండ్ల రమేశ్, అజయ్, స్వామి, భూమన్న, కొండ గణేశ్, సంజయ్, శంకర్, కస్తాల ప్రేమల పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల విమర్శలు హాస్యాస్పదం

కైలాస్‌నగర్: అభివృద్ధి జరగలేదని బీజేపీ నాయకులు మాట్లాడటం హాస్యస్పదంగా ఉందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని వార్డు నెంబర్ 36 రవీంద్రనగర్ పరిధిలోని శాంతినగర్, మసూద్‌నగర్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ రాజు, పట్టణ అధ్యక్షుడు అజయ్, మోబిన్, సాజిదుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



భక్తిగీతాలకు నృత్యం చేస్తున్న భక్తులు

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ఇంద్రవెల్లి: మండలంలోని ముత్నూర్ గుట్టపై వెలిసిన దుర్గామాత ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు సంతోష్ శర్మ బృందం చండీ హోమం చేశారు. ఈ సందర్భంగా అడేల్లి పోచ్చమ్మ ఆలయం నుంచి దుర్గామాత ఆలయం వరకు మహిళలు కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. లిటిల్ స్టార్ స్కూల్ విద్యార్థులు దుర్గాదేవి నాటికను ప్రదర్శించారు.



బోనాలతో ఆలయానికి వస్తున్న మహిళలు



హోమంలో పాల్గొన్న భక్తులు

సంక్షిప్త వార్తలు

నేడు కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

నేరడిగొండ: కాంగ్రెస్ కార్యాలయాన్ని సోమవారం మండల కేంద్రంలో ప్రారంభిస్తున్నట్లు మండల కన్వీనర్ ఎరడ్ల చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ నాయకుల ఎన్నికల ప్రచారం

ఇంద్రవెల్లి: మండలంలోని బుర్సన్‌పటర్, బర్గార్‌గూడ, మర్కగూడ, సట్వాజీగూడ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ఖానాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముఖడే ఉత్తం, జహీర్, మీర్జా యాకుబ్‌బేగ్, సోమసే వెంకట్‌రావ్, లక్ష్మి, జితేందర్, మానిక్‌రావ్, భగవాన్ పాల్గొన్నారు.

సభకు తరలిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు

బోథ్: హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో జరిగే విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర సభకు మండలానికి చెందిన సభ్యులు ఆదివారం తరలివెళ్లారు. సంఘం అధ్యక్షుడు రంగు రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్, రూపేష్, పాపేశ్, సంతోష్, మహేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

అన్నదానం

ఆదిలాబాద్‌టౌన్: సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 136 వారాలుగా అన్నదానం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ సంగెం సుధీర్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, సలీమ్, సుభాష్, అంబయ్య, రాజయ్య, లఖన్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

జైనథ్: ఇటీవలే ఆత్మహత్య చేసుకున్న భోరజ్ గ్రామానికి చెందిన సింగిడి రమాకాంత్ కుటుంబీకులకు మాల సంక్షేమ సంఘం నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం నాయకులు భోరజ్ వారి ఇంటికి వెళ్లి, మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం నిత్యావసర సరుకులు, రూ. 10వేల నగదు అందజేసారు. ఆయన వెంట శ్రీ హర్ష, శశికాంత్, సత్యనారాయణ, ప్రశాంత్, శ్రీనివాస్, రమేష్, సాయిబాబా, క్రాంతి, ఆనంద్ ఉన్నారు.

గొల్లకుర్మలను అర్ధ సంచార జాతిలో చేర్చాలి

బోథ్: రాష్ట్రంలోని గొల్లకుర్మలను అర్ధ సంచార జాతిలో చేర్చాలని ఆదిలాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గొర్ల రాజుయాదవ్ ఆదివారం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కి వినతిపత్రం అందజేశారు. నవంబర్ 7న జరిగే మోదీ సభలో రిజర్వేషన్ పునరుద్ధరణ ప్రకటన చేయించాలని కోరారు.

'ధర్మయుద్ధంలో ఆదివాసీలు కలిసి రావాలి'



పార్టీలోకి ఆహ్వానిస్తున్న గణేశ్ మహరాజ్

ఆదిలాబాద్‌రూరల్: బీసీ, ఎస్సీ, ఎస్టీ, గిరిజన తెగల కోసం జరిగే ధర్మ యుద్ధంలో ఆదివాసీ గిరిజనులు కలిసి రావాలని ధర్మసమాజ్ పార్టీ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేశ్ మహరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో ఉట్నూర్‌కు చెందిన గిరిజన నాయకుడు ప్రభాస్‌తో పాటు పలువురు డీఎస్పీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు సుస్మిత, శ్రీవాణి, మహేశ్, రాజీవ్, ఓమన్న, తిరుపతి, నవీన్, విఠల్, ప్రమోద్, ప్రశాంత్, సంతోశ్, విను కుమార్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే కష్టాలు తప్పవు

- ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి 'కంది'



తంతోలిలో ప్రచారం చేస్తున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

ఆదిలాబాద్‌రూరల్: మళ్లీ బీఆర్‌ఎస్‌కు ఓటు వేస్తే కష్టాలు తప్పవని ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని మాలేబోరిగాం, అంకోలి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఆరు గ్యారంటీ గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా తనను ఓడించడానికి జోగు రామన్న, పాయల శంకర్ ఒక్కటయ్యారని, పొరపాటున వారిని నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంటరీ పరిశీలకురాలు శాంతకుమారి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, నాయకులు ఆనంద్ రావు, బాలూరి గోవర్ధన్‌రెడ్డి, ముడుపు దామోదర్ రెడ్డి, దుర్గం రాజేశ్వర్, ఐనేని సంతోష్‌రావు, కొండూరి రవి, గణపతిరెడ్డి, డేరా కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. సేవకుడిగా పనిచేస్తా



గ్రామస్తులతో మాట్లాడుతున్న వన్నెల అశోక్

తాంసి: ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తానని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వన్నెల అశోక్ అన్నారు. ఆదివారం మండలంలోని వడ్డాడి, జామిడి,పాలోది గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సంతోష్, నాయకులు రామన్న, రాజ్‌బలి, వినోద్ రెడ్డి, సుభాష్ రెడ్డి, వామన్, నరేశ్ పాల్గొన్నారు.

తలమడుగు: ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని జెడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పల్లి(బి), పల్లి(కే) గ్రామస్తులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికలో బీఆర్‌ఎస్‌కు చరమగీతం పాడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు విఠల్, గణేశ్, రాజారెడ్డి, బుజ్జన్న, గోవింద్, భూమారెడ్డి, లోక ప్రవీణ్ రెడ్డి, బద్దం నవీన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, లింగన్న, అశోక్, సంజీవ్, గంగన్న, సల్ల దేవన్నా, సుభాష్, రాకేశ్, లింగన్న, రాగి రాము, ప్రభాకర్ పాల్గొన్నారు.

'ప్రజలను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్'



మాట్లాడుతున్న అజ్మీరా శ్యాంనాయక్

నార్నూర్: తెలంగాణ ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నాడని ఆసిఫాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అజ్మీరా శ్యాంనాయక్ ఆరోపించారు. ఆదివారం మండలంలోని రాజులగూడ ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లలో ఒక ఉద్యోగం ఇవ్వలేదని, కల్వకుంట్ల కుటుంబంలో మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు. ఈఅసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేసి, గెలుపు కోసం పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు లోఖండే దేవ్‌రావు, చౌహాన్ డిగాంబర్, తిరుపతి, జాకురుల్లా ఖాన్, అడే వసంత్‌రావు, అడే డిగాంబర్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్‌లో బీజేపీ జెండా ఎగురవేస్తాం

- బోథ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు



బీజేపీలో చేరిన వారితో సోయం బాపురావు

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని ఆదిలాబాద్ ఎంపీ, బోథ్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సోయం బాపురావు, ప్రస్తుత ఎమ్మెల్యే రాథోడ్ బాపురావులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సూర్యగార్డెన్‌లో మాట్లాడారు. గతంలో అనిల్ జాదవ్ మా ఓటమికి పనిచేశాడని, ఇప్పుడు ఆయనపై పగ తీర్చుకోవడానికి మాకు అవకాశం వచ్చిందన్నారు. బీఆర్‌ఎస్ మాయమాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు జీవీ రమణ, రాజు యాదవ్, ఆమ్టే, గిత్తే, గుమ్మడి భీంరెడ్డి, చొక్కపెల్లి రాములు, మండల కన్వీనర్ హీరాసింగ్, గంధం నవీన్, తీగల నవీన్, బాత్రే శేఖర్ పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని నేరేడుపల్లె, చింతగూడ, రేండ్లపల్లె గ్రామాల్లో ఆదిలాబాద్ ఎంపీ, బోథ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు పర్యటించారు. బీజేపీ వల్లే ఆదివాసీలు గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకటి దశరథ్, రైల్వేబోర్డు సభ్యులు రమణ, సూర్యం, అనిల్, భోజన్న, సంతోష్ పాల్గొన్నారు.

'గెలుపే లక్ష్యంగా పని చేయాలి'



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పాయల్ శంకర్

ఆదిలాబాద్: బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం కోలిపుర, శాంతినగర్ కాలనీలకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: తన గెలుపు ఆదిలాబాద్ నియోజకవర్గ ప్రజల గెలుపని ఆదిలాబాద్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ మండలంలోని లాండసాంగ్వి, అర్లి (బి) గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామాల్లోకి జోగు రామన్న వస్తే తరిమి కొట్టాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు సంతోష్, దారట్ల జీవన్, రఘుపతి, మహేందర్, సంతోష్, చిలుకూరి జ్యోతి రెడ్డి, మయూర్ చంద్రా, రాజు, అశోక్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మహాసభ విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇచ్చోడ: హైదరాబాద్‌లో ఈనెల 11న నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుడాల స్వామి తెలి పారు. ఆదివారం మండల కేంద్రంలో మహా సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఈ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సిరిసిల్ల భూమయ్య, దుబాక సుభాష్, మధుకర్, చిట్టి రవి, జన్నరాపు సాయికుమార్, మచ్చ గంగారాం పాల్గొన్నారు

బోథ్: హైదరాబాద్‌లో ఈనెల 11న నిర్వహించే మాదిగ విశ్వరూప సభను ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్, మండల అధ్యక్షులు అడ్డిగ స్వామి కోరారు. మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు పాలెపు గణేశ్, గైక్వాడ్ సూర్యకాంత్, రవికుమార్, జెల్ల గురుమూర్తి, గడ్డం నవీన్, పసుల శ్రీకాంత్, రాజశేఖర్ పాల్గొన్నారు.